క్లుప్తంగా

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటింగ్‌కు బారులు తీరిన ఉద్యోగులు

రాజంపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో సోమవారం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ పోలింగ్ ప్రక్రియను రాజంపేట రిటర్నింగ్ అధికారి టి.మోహనరావు పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, మరోవైపు తగిన రీతిలో సూచనలు, సలహాలు ఇస్తూ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. 691 ఓటర్లకు గాను సాయంత్రం ఆరు గంటలకు వరకు 403 ఓట్లు పోలైయ్యాయి.

రైల్వేకోడూరులో..

రైల్వేకోడూరు : పట్టణంలోని హెచ్ఎంఎమ్ హైస్కూల్‌లో సోమవారం జరిగిన రెండవ రోజు బ్యాలెట్ పోలింగ్‌లో 489 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గాను 221 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటు వేసేందుకు ఉద్యోగులు బారులు తీరారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రం వద్ద అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఉద్యోగుల ఎన్నికల విధి సర్టిఫికెట్లను పరిశీలించి పోలింగ్ బూత్‌లోకి అనుమతించారు. మూడు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ అనుమతులు ఉండటంతో పలువురు ఎన్నికల అధికారులు పరిశీలించారు.

చిట్వేలి రోడ్ షోలో స్వల్ప తోపులాట

ఓబులవారిపల్లె : చిట్వేలిలో జరిగిన వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో తోపులాట కారణంగా ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ ట్రేడ్ జనరల్ సెక్రటరీ కొలూరు మధుసూదన్‌రెడ్డికి, కొలూరు సుబ్రమణ్యంరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం చిట్వేలి మండల కేంద్రంలో జరిగిన రోడ్ షోలో వారు పాల్గొన్నారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరవ్వడంతో స్వల్ప తోపులాట జరిగింది. దీంతో మధుసూదన్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డిల కాలి వేళ్లకు రాళ్లు తగిలి గాయాలయ్యాయి. తిరుపతిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వారు చికిత్స తీసుకున్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు సన్మానం



ఎంపీ, ఎమ్మెల్యేలను సత్కరిస్తున్న కువైట్, గల్ఫ్ ఎన్ఆర్ఐ సంఘం నాయకులు

ఓబులవారిపల్లె : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును కువైట్ ఎన్ఆర్ఐ సంఘం నాయకులు ఆదివారం రాత్రి ఘనంగా సన్మానించారు. చిట్వేలి ఎన్నికల ప్రచారం అనంతరం కువైట్ వైఎస్సార్‌సీపీ గౌరవ సలహాదారులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గృహంలో ఎన్ఆర్ఐ సంఘం నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వైఎస్సార్‌సీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాల్‌రెడ్డి, నాగినేని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ ఎమ్మెల్యేలను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్, ఎంపీ, ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నామని, వచ్చే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో కువైట్ గల్ఫ్ ఎన్ఆర్ఐ సంఘం నాయకులు, స్థానిక వైఎస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైకోటలో ఎంపీపీ ఎన్నికల ప్రచారం



వైకోట గ్రామం నందు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ పార్టీ నాయకులు

ఓబులవారిపల్లె : వైకోట పంచాయతీలో ఎంపీపీ చీరల నాగమ్మ, మల్లెం ఈశ్వరయ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర మాట్లాడుతూ మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయమని అడిగే ధైర్యం దేశంలో ఎవరికీ లేదని అది ఒక సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందన్నారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, సుధాకర్ రాజు, దేశయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

నేలకొరిగిన అరటి

రాజంపేట రూరల్ : మండల పరిధిలో సోమవారం సాయంత్రం వీచిన ఈదుర గాలలకు అరటి తోటలు నేలకొరిగినట్లు ఉద్యాన అధికారి జి.సురేష్‌బాబు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో అరటి దెబ్బతిన్నట్టు తెలిపారు. మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టంపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

పేదింటి బిడ్డల చదువులకు పెద్దపీట

- అందరికీ విద్య అందాలన్నదే సీఎం జగన్ ధ్యేయం
- నందలూరు మండలంలోని పలుగ్రామాల్లో విస్తృత ప్రచారం
- పాల్గొన్న రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, నాయకులు



ప్రచారం నిర్వహిస్తున్న, ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి

నందలూరు(రాజంపేట) : పేదింటి బిడ్డలు విద్యలో బాగా రాణించి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లుగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందలూరు మండలంలోని కోనాపురం, కొమ్మూరు, మదనమోహనపురం, చింతకాయపల్లి, నూకినేనిపల్లి, మిద్దెల, కుందా నెల్లూరు, పొత్తపి గ్రామాలలో సిద్దవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి మేళతాళాలతో బాణసంచా పేలుళ్లతో నాయకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, పేదవాడిని గొప్పవాడిగా చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆకాంక్ష అని అన్నారు. ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ నేడు పింఛన్ల విషయంలో అవ్వాతాతలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వలంటీర్ వ్యవస్థను మరలా ఏర్పాటు చేసి ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారు ఇంటికి చేరేలా చేస్తామన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, సిద్దవరం మధుసూదన్‌రెడ్డి, మోదుగుల చంద్రశేఖర్, అరిగెల సౌమిత్రి, చుక్క వెంకటేష్, గంగి నాయుడు, గొబ్బిళ్ల త్రినాథ్, అరిగె హరిబాబు, గుజ్జల ఈశ్వరయ్య, మంచా మురహరి, గీతాల నరసింహారెడ్డి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆనాల మధుయాదవ్, మాబాష, పఠాన్, అక్బర్ ఖాన్, కొర్లకుంట సుధాకర్, మహిళా నాయకురాళ్లు వాణి, లక్ష్మీదేవి, శివకుమారి, దేవి, నాగరాణి, అమ్మి, మౌనిక, పద్మ పాల్గొన్నారు.

వైఎస్ జగన్ సీఎం అవ్వడం ప్రజలకు అవసరం



డమ్మీ ఈవీఎంలతో ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

సిద్దవటం : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని వైఎస్ఆర్‌సీపీ సేవాదళ్ మండల కన్వీనర్ అలం క్రిష్ణచైతన్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద నూర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషాలు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేటలోని బందారుపల్లె కాలనీ, బీసీ కాలనీ, బ్రాహ్మణ వీధి, మఠం వీధి, మెయిన్ బజార్‌లలో సోమవారం డమ్మీ ఈవీఎంలతో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తులపై రెండు ఓట్లు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాలస్వామి, హిదయతుల్లా, కె.వి.సుబ్బారెడ్డి, ఖాదర్‌బాషా, సలీమ్, కనగాల సుబ్రమణ్యం, వాకమళ్ల పుల్లయ్య, గౌస్‌మొహిద్దిన్, మహబూబ్ బాషా, వెంకట్రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు పొత్తు పెట్టుకొని వచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి తనయుడు ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం - 1 గ్రామ పంచాయతీలోని ఆలీనగర్, బంగారుపేట గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ వైఎస్ఆర్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.వి. మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు, దుష్ప్రచారాలు చేసిన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైఎస్ఆర్‌సీపీ పక్షాన ఉన్నారని ఆయన అన్నారు. టీడీపీ అనైతిక రాజకీయాలకు తెర తీసిందన్నారు. కూటమి పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన వైఎస్సార్‌సీపీదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శివయ్య, కె.వి. సుబ్బారెడ్డి, రమణారెడ్డి, పొట్టేటి వెంకటసుబ్బారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి, వెంకట్, రాజారెడ్డి, హరి, జానపాటి సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారంలో గాలివీటి సోదరులు



నాయకులతో కలసి ప్రచారంలో పాల్గొన్న గాలివీటి మదన్‌రెడ్డి

వీరబల్లె (రాయచోటి టౌన్) : సంక్షేమ పథకాలు మీ ఇంటికే రావాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని గాలివీటి సోదరులు ఓటర్లను అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం గాలివీటి సోదరులు మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, రాజంపేట నియోజకవర్గ నాయకులు గాలివీటి మదన్‌రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డిల ఆధ్వర్యంలో వీరబల్లె మండలం మట్లి, ఓదివీడు గ్రామంలోని ప్రతి ఇల్లు తిరుగుతూ ఓటర్లను కలసి ఓటర్లతో మాట్లాడారు. పొరపాటున తెలుగుదేశానికి ఓటు వేశారో.. సంక్షేమ పథకాలు అందకుండా పోతాయని తెలియజేశారు. చంద్రబాబు ప్రజలను మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నారని వాటిని ప్రజలు విశ్వసించరాదని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని సూచించారు. అలాగే ప్రతి కార్యకర్తలు ఓటర్లకు వాస్తవాలను వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు గర్వపడేలా ప్రభుత్వ పాలన

- ఎన్నికల ర్యాలీలో శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం



శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానంను సన్మానిస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు(రాజంపేట) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథకంలో దూసుకెళ్తోందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఇతర రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం అన్నారు. సోమవారం నాగిరెడ్డిపల్లిలో జెండామాను వీధి నుంచి మైనార్టీల ఆధ్వర్యంలో నందలూరు పంచాయతీలోని పెద్ద దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ ఫలాలను తీసుకెళ్లే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. 50 గృహాలకు వలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకువచ్చి సుపరిపాలనను అందించిన ఘనత సీఎందే అని కొనియాడారు. గత 40 ఏళ్లల్లో ఏ ముఖ్యమంత్రి చేయని విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకొని అర్హతే ప్రామాణికంగా కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించారున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఈ ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు. ఆధ్యాత్మికతకు ప్రభుత్వం నిధులు కేటాయించిదన్నారు. పేద ప్రజల పట్ల మనస్సుపెట్టి ఆలోచన చేసే వారే నిజమైన నాయకులని, ఆ కోవలోకి ఈ ప్రభుత్వం వస్తుందన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముకరం చాంద్, పెద్దఎత్తున మైనార్టీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతిని సీఎంగా గెలిపించుకుందాం



ఓబులవారిపల్లె: వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో పత్రాన్ని అందజేస్తున్న నాయకులు



చిట్వేలి: ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

చిట్వేలి : సంక్షేమ సారథి, పేదల పక్షపాతి అయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన చిట్వేలి తోపు వీధి, గుంతబజారు, బ్రాహ్మణ వీధుల్లో చౌడవరం భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలతో కలిసి కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిలతో జరిగిన లబ్ధిని ఇంటింటికి తిరుగుతూ వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. సంక్షేమం, అభివృద్ధి కావాలన్నా పేదలు ఆర్థికంగా ఎదగాలన్నా జగన్ మరలా ముఖ్యమంత్రి కావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎల్వీ మోహన రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్లు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, అన్సర్ బాషా, గుండయ్య, శ్రీను, హజరత్ రెడ్డి, నవీన్, మణి, సర్పంచ్‌లు బాలు, ప్రసాద్, ఈశ్వరయ్య, చిట్వేలి రవి, శివారెడ్డి, రాజశేఖర్, రమణారెడ్డి, శ్రీనాథ్, చిన్నసుబ్బరాయుడు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మీ, సురేష్, రెడ్డయ్య, పద్మాకర్, ఈశ్వర్ రెడ్డి, మహబూబ్ బాషా, మక్బుల్, హరి, నాయిని రమణ, వి.సుబ్బరాయుడు, కనకరాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

ఓబులవారిపల్లె : రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులుకు రెండు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు పోతన లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మంగంపేట పంచాయతీలో మంగంపేట వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్ రెడ్డి, చిత్తూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ తల్లెం భరత్‌కుమార్ రెడ్డిలు నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొలూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మంగంపేట అభివృద్ధి జరిగిందని, బెరైటీస్ ఆధారిత పల్వరైజింగ్ మిల్లులు చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి జీవనోపాధి కలిపించారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో మంగంపేట కాలుష్య గ్రామాలను తరలించి పునరావాసం కల్పిస్తున్నామని, మంగంపేట సమస్యలను పరిష్కరించామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ మినుగు సుధాకర్, ఎంపీటీసీ హరిబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ వడ్డి సుబ్బారెడ్డి, మండల సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ అమరేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు కొలూరు శ్రీనివాసులు రెడ్డి, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, తల్లెం చంద్రమోహన్ రెడ్డి, తల్లెం విష్ణువర్ధన్ రెడ్డి, దేవకుమార్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, గల్లా నారాయణ, ఖడ్గపాని వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచి జరిగి ఉంటే ఓటు వేసి గెలిపించండి



ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కొరముట్లకు స్వాగతం పలుకుతున్న గౌరిశంకర్‌రాజు

ఓబులవారిపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు అమలు చేసి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏదో విధంగా సంక్షేమ పథకాలు అందించారని మంచి జరిగి ఉంటే ఓటు వేయాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి బొమ్మవరం పంచాయతీలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశారని అన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆచరణకు సాధ్యం కానీ వంద హామీలను ప్రకటించి అధికారంలోకి రాగానే ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. డ్వాక్రా మహిళలు రుణాలు చెల్లించవద్దని, బంగారు రుణాలు తానే చెల్లిస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మాట తప్పారని విమర్శించారు. దీంతో వడ్డీలు కట్టుకోలేక బంగారు విడిపించుకోలేక మహిళలు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ఈ సారి ఎన్నికలకు సూపర్ సిక్స్ పేరుతో మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబునాయుడు వస్తున్నారని, ఆయనకు ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వార ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగలంటే రాష్ట్రానికి మరో సారి జగన్‌మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించాలని ఆయన కోరారు. రైల్వేకోడూరు అభ్యర్థిగా తనను, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతక ముందు వైస్ ఎంపీపీ గూడూరు గౌరిశంకర్‌రాజు నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో కేజీఎఫ్ సినిమా విలన్ గరుడ రాము, వైస్ ఎంపీపీ గూడూరు గౌరిశంకర్‌రాజు, రాష్ట్ర నాయకులు హేమన్‌వర్మ, సర్పంచ్ లాడి గంగురాజు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వంపన సుధాకర్, చిత్తురు జిల్లా జేసీస్ కన్వీనర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారామరాజు, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, సరేంద్ర వర్మ, సుంకేసుల రఫీ, ఎంపీటీసీలు పైడి గిరినాయయుడు, రమేష్‌రాజు, అమృతాల విజయ్‌కుమార్, ప్రతాప్ రాజు, చంద్రాజు, శ్రీనివాసులరాజు, పసుపులేటి సుబ్బరాయుడు, చమ్మర్తి గిరిజమ్మ, నాగరాజు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించండి



నాయకులను గజమాలతో సత్కరిస్తున్న పుత్తనవారిపల్లి గ్రామస్తులు

పుల్లంపేట : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తురకా శ్రీనివాసులు రెడ్డి, యువనాయకులు ముద్దా రామసుబ్బారెడ్డిలు అన్నారు. సోమవారం పుత్తనవారిపల్లి గ్రామంలో నలినికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించిన ప్రతి ఫలాలు గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే ప్రభుత్వ పథకాలు యథావిధిగా ప్రతి ఒక్కరూ పొందవచ్చన్నారు. కావున ప్రజలందరూ జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వారు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామనాథం, కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఓబిలి సంజీవరెడ్డి, సిద్ధు, ఎం.శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరి సంక్షేమమే లక్ష్యం

సిద్దవటం : రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె.వి. సుబ్బయ్యలు తెలిపారు. సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరాపేటలో సోమవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల నమూనా బ్యాలెట్ పత్రాలను తీసుకొని ఎమ్మెల్యేకు 1వ నెంబర్‌లో, ఎంపీకి సంబంధించి బ్యాలెట్‌లో మూడవ నెంబర్‌లో ఉన్న ఫ్యాన్ గుర్తులకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. ప్రతి కుటుంబానికి మేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి నాగం మల్లికార్జునరెడ్డి, రావుల సుబ్బారెడ్డి, కాడే వెంకటరమణ, ప్రదీప్‌సాగర్, మచ్చా సుబ్బరాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నకు తోడుగా నిలుద్దాం



నాయకులకు ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రజలు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : జగనన్నకు మరొక్కసారి తోడుగా నిలుద్దామని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి అన్నారు. సోమవారం సిద్దవరం పంచాయతీలోని పద్మాయిగారిపల్లి, పెనగలూరు పంచాయతీలోని కోడిచెన్నయిగారిపల్లి, దళితవాడ, కొండూరు పంచాయతీలోని సిరివరం, తిరునంపల్లి గ్రామాలలో మండల వైస్ ప్రెసిడెంట్ విజయ్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు అందిస్తూ.. పథకాల లబ్ధి వివరిస్తూ మరొక్కసారి జగనన్నకు తోడుగా నిలిస్తే ప్రస్తుతం నడుస్తున్న సంక్షేమ పథకాలన్నీ తిరిగి ప్రజలకు చేరువవుతాయని చెప్పారు. ప్రస్తుతం అందుతున్న పథకాలన్నీ ప్రతి కుటుంబం పొందాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే కొరముట్లను, ఎంపీ మిథున్ రెడ్డిలకు భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులాగా ముందుకెళ్లామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా మారుమూల గ్రామాల ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లి సమస్య లేకుండా మీ సమస్యను ఇక్కడే పరిష్కరించుకునే విధంగా జగన్ మోహన్‌రెడ్డి ఈ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. మండల వైస్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భారతదేశంలోనే ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు. అంతకు ముందు పద్మాయిగారిపల్లిలో సిద్దవరం పంచాయతీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బిఎల్ నరసింహారెడ్డి, తలమంచి ధనుంజయరెడ్డి, సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి, రామమోహన్ రెడ్డి, కోడూరు మురళీ, శివారెడ్డి, పెనగలూరు మాజీ సర్పంచ్ బి.శివకుమార్ రెడ్డి, యానాది నాయుడు, ఆకుల చిన్న, సిద్దవరం మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, శివారెడ్డితోపాటు తిరణంపల్లి బుజ్జిరెడ్డి, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మహిళకు వైఎస్సార్‌సీపీ హామీలను వివరిస్తున్న కొండూరు అజయ్‌రెడ్డి

క్లుప్తంగా

భద్రకాళీ సమేతుడికి పల్లకీ సేవ



పల్లకీలో ఊరేగుతున్న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేతుడికి అత్యంత భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామి, అమ్మవారి మూలవిరాట్‌లకు అభిషేక పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం రంగు రంగుల పూలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో స్వామి, అమ్మవారిని అలంకరించి పల్లకీలోఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షురాలు పోలంరెడ్డి విజయ, ఈవో డివి.రమణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంపై పిడుగుపాటు



ఆవులశెట్టివారిపల్లెలో ఆలయంపై పడిన పిడుగు

గాలివీడు : మండల పరిధిలోని గోరాన్‌చెరువు గ్రామం ఆవులశెట్టివారిపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంపై సోమవారం సాయంత్రం ఈదురు గాలులు, మెరుపులతో పిడుగు పడడంతో గ్రామస్తులు భయభ్రాంతులయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే ఆలయ కమిటీ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని పిడుగుపడిన ప్రదేశాన్ని పరిశీలించి, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు.

విద్యార్థులకు వినోదం- వికాసం



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బొమ్మలకు రంగులు వేస్తున్న చిన్నారులు

రాయచోటి టౌన్ : విద్యార్థులకు వినోదం - వికాసం కోసం జన వి/్ఞాన వేదిక పలు కార్యక్రమాలను నిర్వహించిందని నిర్వాహకులు జన వి/్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 28వ తేదీ నుంచి 18వ తేదీ వరకు విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్యకళలు, సైన్స్‌పై ఆసక్తి పెంచే విధంగా బోధన, పెయింటింగ్, చేతులతో బొమ్మలు తయారు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందిజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలోఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి, శేషారెడ్డి, శ్రీదేవి, శివ పాల్గొన్నారు.


పోస్టల్ బ్యాలెట్‌లో 91.9 శాతం పోలింగ్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పోలీస్ అబ్జర్వర్ దిల్ నవాజ్‌అహ్మద్

పీలేరు : పీలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ నందు 91.9 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్వో ఫర్మాన్ అహ్మద్ తెలిపారు. రెండో రోజున సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 2507 ఓట్లకు గానూ మొదటి రోజు 1702 ఓట్లు నమోదు కాగా, రెండో రోజు 602 ఓట్లు నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ సరళిని పోలీస్ అబ్జర్వర్ దిల్ నవాజ్ అహ్మద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ కవిత ఎస్. మణ్ణికెరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటింగ్‌కు బారులు తీరిన ఉద్యోగులు

రాజంపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో సోమవారం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ పోలింగ్ ప్రక్రియను రాజంపేట రిటర్నింగ్ అధికారి టి.మోహనరావు పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు పోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, మరోవైపు తగిన రీతిలో సూచనలు, సలహాలు ఇస్తూ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. 691 ఓటర్లకు గాను సాయంత్రం ఆరు గంటలకు వరకు 403 ఓట్లు పోలైయ్యాయి.

వైఎస్సార్‌సీపీకి ఓటేస్తేనే ప్రజా సంక్షేమం

వాల్మీకిపురం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపిస్తేనే ప్రజల చెంతకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతాయని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని చింతపర్తిలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన సంక్షేమ సారథి సీఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామన్నారు. సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ప్రతి పథకాన్ని వలంటీర్ల ద్వారా ఇంటికే నేరుగా అందించారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడినే ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వెంకట్రమణ, కిరణ్ కుమార్, నాయకులు ఓరుగంటి రమేష్, లక్ష్మీనారాయణరెడ్డి, నల్లంకి నరసింహులు, రామక్రిష్ణారెడ్డి, శ్రీనాథ రెడ్డి, రెడ్డి సుబ్రహ్మణ్యం, సుధాకర్, మోహన్‌రెడ్డి, చెంగల్ రెడ్డి, మెంబరు శీన, నీళ్లభాస్కర్ పాల్గొన్నారు.

కష్టపడి పని చేయాలి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడానికి కష్టపడి పని చేయాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్ద రెడ్డెప్ప రెడ్డి అన్నారు. మండలంలోని మూరేవాండ్లపల్లి పంచాయతీ టేకలకోన, పొట్టేకులవారిపల్లి, బర్నేపల్లి హరిజనవాడలో సోమవారం ఇంటింటా పర్యటించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌నే గెలిపించుకుంటే పథకాలన్నీ పొందవచ్చునన్నారు. చంద్రబాబు కూటమి చెప్పే మాటలు మోసపూరితమైనవన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్ రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, కుమార్ రెడ్డి, గురునాథ రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ఎస్సీల అభ్యున్నతి

పీలేరు : వైఎస్సార్‌సీపీతోనే ఎస్సీల అభ్యున్నతి సాధ్యమని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. స్థానిక షఫీ కల్యాణమండపంలో ఎస్సీల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ఎస్సీల సంక్షేమానికి విశేష కృషి చేసినట్లు తెలిపారు. నవరత్నాల పథకాల ద్వారా ఎస్సీ కుటుంబాలు ఆర్థికంగా లబ్ధి పొందినట్లు చెప్పారు. మరోసారి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే ఎస్సీల సంక్షేమానికి మరింత కృషి చేయనున్నట్లు తెలిపారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీనత్ షఫీ, గుండ్లూరు సదాశివకుమార్, గుండ్లూరు రాజేశ్వరి, జయరామచంద్రయ్య, సుగుణమ్మ, చిన్నయల్లప్ప, నాగరాజమ్మ, నారాయణ, లక్ష్మీప్రభావతి, సాజిరాబి, రమేష్, రోజా, రజిని, సపూరా తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల అభివృద్ధి

పీలేరురూరల్ : జగనన్నతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్ సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి అన్నారు. మండలంలోని బాలంవారిపల్లె పంచాయతీ మొరవపల్లె, నాలేవాండ్లపల్లె, కురవపల్లె, బాలంవారిపల్లె, నూనెవాండ్లపల్లె, దేశిరెడ్డిగారిపల్లెలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ తీసుకొచ్చిన కొత్త మేనిఫెస్టోలోని అంశాలు వివరించారు. టీడీపీ కూటమి ప్రజలకు ఇచ్చే హామీలన్నీ బూటకమని ఎవరూ నమ్మరాదని కోరారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించి జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు నారే వెంకటరమణారెడ్డి, సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ దామోదర్, నాయకులు వెంకటరమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంగిరెడ్డి, హరిశంకర్‌రెడ్డి, రామ్మోహన్, స్వరూపరెడ్డి, నరసింహారెడ్డి, యల్లప్ప, దయ్యాల కృష్ణ, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించండి

గుర్రంకొండ : ప్రజలకు అందుబాటులో ఉండే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. గుర్రంకొండలో సోమవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ఎంపీ, ఎమ్మెల్యేలు ఎప్పుడూ ముందు ఉంటారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న సంక్షేమ పథకాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌనక్ భాషా, ఎంపీటీసీ ఖదీర్, జమీర్, అన్వర్, జమీర్, మగ్బూరాబాబు, కబీర్, అక్బర్ పాల్గొన్నారు.

మరోసారి గెలిపిద్దాం

కేవీపల్లె : సంక్షేమ, అభివృద్ధి పథకాలు యథావిధిగా కొనసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపిద్దామని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సాహిత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నూతనకాల్వ పంచాయతీ తూర్పువడ్డిపల్లెలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంతో పాటు ఎన్నో కొత్త పథకాలు తీసుకొచ్చి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. మరింత అభివృద్ధిని ఆకాంక్షిస్తూ మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా చింతల రామ చంద్రారెడ్డి లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర, చంద్ర, చిన్నబాబు, రెడ్డిశేఖర్, అస్లాం, ఆంజి, భాస్కర, కిషోర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్ద రెడ్డెప్ప రెడ్డి

కలికిరిలో విస్తృత ప్రచారం

కలికిరి : వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా మండలంలోని గుట్టపాళెం గ్రామంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సోదరుడు చింతల శివానందరెడ్డి, పల్లవోలు గ్రామం గడిలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ టీడీపీ మ్యానిఫెస్టోను నమ్మితే ప్రజలకు మరోసారి మోసం జరుగుతుందని, సంక్షేమ పథకాలు ప్రజల గడప వద్దకే రావాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ప్రజా సేవలో ముందుండే రాజంపేట పార్లమెంట్ సభ్యులు పీవీ. మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, నాయకులు ఆఘామొహిద్దీన్, వెంకటరెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, బాబురెడ్డి, తిరురెడ్డి, మదార్, కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జుబేర్‌అహ్మద్, రాము, ప్రసాద్, ఇస్తియాక్, జునేల్, జునేద్, చెంగయ్య, రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం

కలకడ : మండలకేంద్రమైన కలకడలో జగనన్న స్టార్ క్యాంపెయినర్లే ఇంటింటా ప్రచారం చేయాలని ఎంపీపీ శ్రీదేవి కోరారు. కలకడలో సింగల్ విండో డైరెక్టర్ సుల్తానీ బాష, ఎంపీటీసీ సభ్యులు ముభారక్‌తో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పీలేరు ఎమ్మెల్యేగా చింతల.రామచంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంట్ సభ్యులుగా పివిమిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నిత్యం అందుబాటులో ఉండి సేవచేస్తున్న వారిని గుర్తించాలని, ఓడినా, గెలిచినా హైదరాబాద్‌లో ఉండే వారిని కాదన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్రమణారెడ్డి, ఇర్ఫానీబాషా, జిలానీ, కరీముల్లా, రవికుమార్, సందీప్‌కుమార్, జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



పీలేరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి



ఎన్నికల ప్రచారంలో టి. సాహిత్‌రెడ్డి



గుట్టపాళెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో చింతల శివానందరెడ్డి తదితరులు



గడిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్



కలకడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

శ్రీకాంత్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలి

లక్కిరెడ్డిపల్లి : రాయచోటి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిని, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యేలు ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి, గడికోటమోహన్‌రెడ్డి, సుదీప్ కుమార్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని దిన్నెపాడు గ్రామంలో సోమవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగాను, మిథున్ రెడ్డిని ఎంపీగాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిన్నెపాడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథకంలో నడిపించామని, మరో మారు శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి పతంలో నడిపించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికలు వచ్చేసరికి చంద్రబాబు అబద్ధపు హామీలను గుప్పించి మోసం చేయడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గడికోట ప్రభాకర్ రెడ్డి, రెడ్డయ్య, ఉమాపతి రెడ్డి, కాలాడి ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బేగంబీ, రౌతు నాగలక్ష్మీ, గజేంద్రరెడ్డి, హరినాథ్ రెడ్డి, రవిరాజు, వెంకటరాజు, రఫీ, పోలి సుబ్బారెడ్డి, ఎర్రం రెడ్డి, సిద్దక రామచంద్రారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, నాగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర్ నాయుడు, జగన్ మోహన్ రెడ్డి, అంబాపత్తిన రమేష్, కాలాడి వినయ్‌కుమార్ రెడ్డి, రామచంద్ర, రామ్మోహన్ శెట్టి, శివారెడ్డి, హరీష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దర్బార్ వలీ పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

సంబేపల్లె : ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమం అందాలంటే జగన్‌ను మళ్లీ సీఎంను చేయాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని దేవపట్ల పంచాయతీ వంకవార ఇండ్లు, ఆవులవాండ్లపల్లె సమీపంలో ఉపాధి పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్ ప్రభుత్వం అందజేసిన పథకాలు, అభివృద్ధిని వివరించారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి



బోరెడ్డిగారిపల్లెలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



చీకటివాండ్లపల్లెలో ఇంటింటి ప్రచారంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు



ముసల్‌రెడ్డిగారిపల్లెలో ఓటర్లను అభ్యర్థిస్తున్న పార్టీ నాయకులు

గాలివీడులో ఎన్నికల ప్రచారం

గాలివీడు : మండలంలోని పలు గ్రామాలలో ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని ఈవీఎంలో చూపుతూ ప్రచారం సాగింది. ఆయా గ్రామాలలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డికి ఎంపీ మిథున్‌రెడ్డిల వైఎస్సార్‌సీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంటామని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

చీకటివాండ్లపల్లెలో

రామాపురం : మండలంలోని హసనాపురం గ్రామం చీకటివాండ్లపల్లెలో పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ సుబ్బారెడ్డి, రాజారెడ్డి, సుధాకర్ సోమవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఈవీఎంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో చలమారెడ్డి, ఆంజనేయులురెడ్డి, అమర్‌నాథరెడ్డిలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముసల్‌రెడ్డిగారిపల్లెలో..

రామాపురం : మండలంలోని చిట్లూరు గ్రామం ముసల్‌రెడ్డిగారిపల్లెలో సోమవారం ఈవీఎమ్ నమూనా చూపుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. మురళీమోహన్ రెడ్డి, ఆదిరెడ్డి, శంకర్‌రెడ్డి, యువనాయకులు యశ్వంత్ రెడ్డి, పాల్‌రెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.

రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నేను కాదు..

- షర్మిల స్వార్థ రాజకీయాలకోసం రాజంపేట ఎంపీ టిక్కెట్ వేరొకరికి కేటాయించింది
- సీనియర్ రాజకీయ నేత షేక్ నజీర్ అహ్మద్



మాట్లాడుతున్న నజీర్ అహ్మద్

రాయచోటి : అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాను కాదని, మాజీ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా, రాయచోటిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలపై మండిపడ్డారు. షర్మిల తన స్వార్థ రాజకీయాలకోసం, స్వలాభం కోసం రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచే అవకాశం తనకు ఉన్నా, పార్టీకి సంబంధంలేని వ్యక్తిని, పక్క రాష్ట్రానికి చెందిన వ్యక్తి, ప్రజలకు తెలియని వ్యక్తికి మహానగరంలో మాయగాడు బషీద్‌కు బీ-ఫామ్ ఇచ్చి నామినేషన్ వేయించారన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలు, ప్రజలు తనను ఎంతగానో అభిమానించి ఓటు వేయాలనుకున్నారన్నారు. ఇప్పటికీ కూడా తానే కాంగ్రెస్ అభ్యర్థి అని అనుకుంటున్నారన్నారు. షర్మిల కాంగ్రెస్‌ను నాశనం చేయడానికి పూనుకుందన్నారు. షర్మిలమ్మ నమ్మినోళ్లను నట్టేట ముంచేసిందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దండుల అభిప్రాయాలను స్వీకరించకుండా, అనాలోచిత నిర్ణయాలతోపాటు టికెట్లు కేటాయించడం తీవ్ర మనస్తాపానికి గురి చేసిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు మేలు చేసే వైఎస్సార్‌సీపీ తాను చేరినట్లు తెలిపారు. మీ అమూల్యమైన ఓటును వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలు మన్సూర్ అలీ ఖాన్, షేక్ ఆరిఫుల్లా పాల్గొన్నారు.

పేదింటి బిడ్డల చదువులకు పెద్దపీట

నందలూరు(రాజంపేట) : పేదింటి బిడ్డలు విద్యలో బాగా రాణించి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లుగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందలూరు మండలంలోని కోనాపురం, కొమ్మూరు, మదనమోహనపురం, చింతకాయపల్లి, నూకినేనిపల్లి, మిద్దెల, కుందా నెల్లూరు, పొత్తపి గ్రామాలలో సిద్దవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి మేళతాళాలతో బాణసంచా పేలుళ్లతో నాయకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, పేదవాడిని గొప్పవాడిగా చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆకాంక్ష అని అన్నారు. ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ నేడు పింఛన్ల విషయంలో అవ్వాతాతలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వలంటీర్ వ్యవస్థను మరలా ఏర్పాటు చేసి ప్రతి సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారు ఇంటికి చేరేలా చేస్తామన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, సిద్దవరం మధుసూదన్‌రెడ్డి, మోదుగుల చంద్రశేఖర్, అరిగెల సౌమిత్రి, చుక్క వెంకటేష్, గంగినాయుడు, గొబ్బిళ్ల త్రినాథ్, అరిగె హరిబాబు, గుజ్జల ఈశ్వరయ్య, మంచా మురహరి, నరసింహారెడ్డి, గ్రీష్మంత్ రెడ్డి, మధుయాదవ్, మాబాష, పఠాన్, అక్బర్ ఖాన్, సుధాకర్, వాణి, లక్ష్మీదేవి, శివకుమారి, దేవి, నాగరాణి, అమ్ము, మౌనిక, పద్మ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి